డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్

అమీర్‌పేట, జూలై 19: డ్రగ్స్‌కు అలవాటుపడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నదని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. మెడికల్, ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ డ్రగ్స్ మహమ్మారిని తమ దరిదాపుల్లోకి కూడా రానీయకుండా జాగ్రత్త పడాలన్నారు. శుక్రవారం ఈఎస్‌ఐసీ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలతో డ్రగ్స్ విక్రయిస్తున్నా, వినియోగించినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా, చివరికి ఆ ప్రాంగణానికి చెందిన వ్యక్తి అయినా కేసు తీవ్రంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎవరికైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల డీన్ కుమార్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

శిఖర పూజలో సిటీ కొత్వాల్

ఓల్డ్ సిటీ బోనాల బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

సిటీబ్యూరో, జూలై 19 (నమస్తే తెలంగాణ): ఓల్డ్‌సిటీలో జరిగే బోనాలకు వెయ్యి మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం, అక్కన్న మాదన్న దేవాలయాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆనవాయితీగా వస్తున్న ఆలయ శిఖర పూజ, ధ్వజారోహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకున్నట్టు తెలిపారు. శిఖర పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డీసీపీ ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి గుర్తింపు.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూలై 19(నమస్తే తెలంగాణ): కేసుల దర్యాప్తులో చక్కటి పనితీరును కనబర్చిన వారిని ప్రోత్సహిస్తానని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠినంగా ఉంటానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఎల్బీనగర్ పరిధిలో ఇటీవల జరిగిన స్నాచింగ్ ఘటనలో.. 24 గంటల్లో నిందితులను గుర్తించి పట్టుకోవడం, వారి ద్వారా మరో రెండు కేసులను ఛేదించిన రాచకొండ క్రైమ్ స్టేషన్ అధికారి సీహెచ్.శ్రీనివాస్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కానిస్టేబుళ్లు శాంతి స్వరూప్, ఎస్.శ్రీనివాస్‌ను శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని తన కార్యాలయంలో రివార్డులతో సీపీ సత్కరించారు. అంతకు ముందు రాచకొండ క్రైమ్స్ డీసీపీ అరవింద్ బాబు వారిని అభినందించి, సీపీ వద్దకు తీసుకెళ్లారు.

పోలీసు కస్టడీకి ప్రణీత్ హన్మంతు

నాంపల్లి కోర్టులు, జూలై 19 (నమస్తే తెలంగాణ): తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యంగా కామెంట్లు పోస్టు చేసిన యూట్యూబర్ ప్రణీత్ హన్మంతును 3 రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లిలోని పోక్సో ప్రత్యేక కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా గంజాయి సేవించినట్టు గుర్తించడంతో పోలీసులు ఎన్డీపీఎస్ యాక్టును కూడా నమోదు చేశారు. నిందితుడికి డ్రగ్స్ సరఫరా చేసిన వారి వివరాలను సేకరించాల్సి ఉన్నదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.రాంరెడ్డి కోర్టుకు వాదనలను వినిపించారు. 67-బీ ఐటీ యాక్టు, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్ఎస్ సెక్షన్ల కింద తొలుత కేసును నమోదు చేసిన సీసీఎస్‌పీఎస్ (హెడ్‌క్వార్టర్స్) పోలీసులు.. తాజాగా, ఎన్డీపీఎస్ యాక్టు కింద పలు సెక్షన్లను జత చేశారు. ఈ కేసులో డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్రా యువరాజ్, సాయి ఆదినారాయణ కూడా ఉన్నారు. చిన్నారిపై అసభ్యంగా కామెంట్ చేసిన సంబంధిత వీడియో రికార్డులను, ఫొటోలను నిందితుడు తన స్నేహితుల గ్రూపుల్లో పోస్టు చేశాడు. ఆయా గ్రూపుల నుంచి కొందరిని సాక్షులుగా గుర్తించాల్సి ఉన్నదని పీపీ తెలిపారు. బాధిత తండ్రి, కూతురుకు సంబంధించిన వీడియోలో వారిని కూడా గుర్తించాల్సి ఉన్నదని పీపీ పేర్కొన్నారు. పీపీ చేసిన వాదనలతో ఏకీభవించిన పోక్సో ప్రత్యేక కోర్టు నిందితుడిని కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. శనివారం నుంచి మూడు రోజులపాటు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణను పూర్తి చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. తిరిగి సోమవారం సాయంత్రం 4 గంటలలో కోర్టు ఎదుట హాజరుపర్చాలంటూ న్యాయస్థానం షరతులు విధించింది.

దొంగల అరెస్టు.. చోరీ సొత్తు స్వాధీనం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 19: రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రాజేందర్ కేసు వివరాలను వెల్లడించారు. హబ్సిగూడ రవీంద్రనగర్‌లో నివాసముండే వనితారెడ్డి ఇంట్లో బి.సులోచన పనిలో చేరింది. ఆ ఇంటిలోనే ఒక గదిని సులోచనకు కేటాయించారు. ఆ గదిలోని అల్మారాలో ఆమె తన బట్టలు, నగదు, బంగారంతో పాటు తన వస్తువులను జాగ్రత్త చేసుకుంది. గత నెల 26న ఉదయం అయిదున్నర గంటల సమయంలో పనులు చేసేందుకు వనితారెడ్డి ఇంటికి సులోచన వెళ్లింది. పనులు పూర్తి చేసుకొని సులోచన తిరిగి తన గది వద్దకు వచ్చింది. గది తలుపు తెరిచి ఉండటంతో పాటు సామగ్రి చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అల్మారాలో దాచిన 4.5 తులాల బంగారం, 40 తులాల వెండి, రూ.20 వేల నగదు కనిపించకపోవడంతో ఆమె వెంటనే తన యజమానికి సమాచారమిచ్చింది. ఎవరో తన గదిలోకి ప్రవేశించి చోరీ చేసి ఉంటారని భావించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు తార్నాక చౌరస్తాలో గురువారం ఉదయం పొటేల్ రమేశ్ అలియాస్ పటేల్ (35), యూసుఫ్ బీ (30)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక ద్విచక్ర వాహనం, నాలుగున్నర తులాల బంగారం, 45 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నారు. రమేశ్‌పై 2013 నుంచి ఇప్పటి వరకు 34 చోరీ కేసులు ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మహిళపై చీటింగ్ కేసు

కుత్బుల్లాపూర్, జూలై 19: డబ్బులు తీసుకొని చీటింగ్ చేసిన ఘటనలో ఓ మహిళపై పేట్ బషీరాబాద్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ రాంనారాయణ కథనం ప్రకారం.. మేడ్చల్ దేవరాయంజల్ ప్రాంతంలో నిమ్మల కన్వెన్షన్ నిర్వాహకురాలు పూజ భర్త జలేందర్ కొన్ని నెలల కిందట నరేశ్ అనే వ్యక్తి వద్ద రూ.20 లక్షలు తీసుకొని కన్వెన్షన్‌లో పూల డెకరేషన్ కోసం కాంట్రాక్ట్ ఇచ్చారు. నరేశ్‌కు తెలియకుండానే మరో వ్యక్తి సాయిచరణ్‌కు కూడా కాంట్రాక్ట్‌ను అగ్రిమెంట్ చేసుకున్నారు. దీంతో నరేశ్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వడంలేదు. దీంతో బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కన్వెన్షన్ హాల్ నిర్వాహకురాలు పూజపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్‌ఐ తెలిపారు.

కిడ్నాప్ కేసులో నిందితుల రిమాండ్

మణికొండ, జూలై 19: ఇద్దరిని కిడ్నాప్ చేసిన కేసులో నిందితులను నార్సింగి పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 11న ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్, అతడి స్నేహితుడు ప్రవీణ్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిందితులు నరేందర్, ప్రవీణ్‌ను విడిచిపెట్టారు. ఆ తర్వాత బాధితుల నుంచి సమాచారం సేకరించిన పోలీసులు.. ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి ఈ నెల 17న ముంబైలో నిందితులు సుజిత్ అలీఖాన్, అజ్మత్ అలీఖాన్, షకీల్, ఇద్రీస్‌ను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బస్సులో ప్రయాణికుడి సెల్‌ఫోన్ చోరీ

దొంగను పట్టుకున్న ట్రాఫిక్ పీఎస్ పెలికాన్ వలంటీర్

దుండిగల్, జూలై 19: దొంగతనం చేసి పారిపోతున్న నిందితుడిని ట్రాఫిక్ పోలీస్ విభాగంలో పెలికాన్ వలంటీర్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు వెంబడించి పట్టుకున్నాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏడాది కాలంగా శివకుమార్ యాదవ్ అనే యువకుడు పెలికాన్ సిగ్నల్ వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఆయన సూరారం ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నాడు. గండిమైసమ్మ చౌరస్తా నుంచి చింతల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో వెళ్తున్న ఓ ప్రయాణికుడి సెల్‌ఫోన్‌ను ఓ యువకుడు తస్కరించాడు. బాధితుడి నుంచి తప్పించుకునేందుకు సూరారం చౌరస్తా వద్ద బస్సు దిగిన ఆ యువకుడు పరిగెత్తడం మొదలు పెట్టాడు. ఇది గమనించిన శివకుమార్ యాదవ్ సాయిబాబానగర్ వరకు అతడిని వెంబడించి పట్టుకున్నాడు. సెల్‌ఫోన్ దొంగిలించిన యువకుడు.. ఆ ఫోన్‌ను మరో వ్యక్తికి చేరవేశాడు. ఇది గుర్తించిన శివకుమార్ ట్రాఫిక్ పోలీసుల సాయంతో నిందితుడితో కలిసి ఫోన్ రికవరీ చేసేందుకు షాపూర్‌నగర్ వెళ్లాడు. షాపూర్‌నగర్ వద్ద బస్సులోనే ఫోన్‌ను వదిలేసిన మరో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ప్రయాణికుడి ఫోన్‌ను తస్కరించిన నిందితుడిని సూరారం పోలీసులకు అప్పగించారు. విచారణలో నిందితుడు బోరబండకు చెందిన సాయిగా గుర్తించారు. తప్పించుకున్న మరో నిందితుడు చరణ్‌గా గుర్తించారు. దొంగను వెంబడించి పట్టుకున్న పెలికాన్ సిగ్నల్ వలంటీర్ శివకుమార్ యాదవ్‌ను జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించి, రూ.1,000 నగదు రివార్డును అందజేశారు. ఈ కేసును సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొటక్ | **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 27-BKC, C-27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051. శాఖ కార్యాలయం: # 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 ప్రకారం బ్యాంకింగ్ కంపెనీ అయిన **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు దాని **నమోదిత కార్యాలయం 27 BKC, C27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051** వద్ద కలిగి మరియు దాని **శాఖ కార్యాలయం మరియు ప్రాంతీయ కార్యాలయం: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082** వద్ద కలిగినవారు (ఇకమీదట **"బ్యాంక్/KMBL"**గా పిలువబడుతుంది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమితులైన వారు ఇందుమూలంగా దిగువ నోటీస్ మీకు జారీ చేస్తున్నారు.
ఈ నోటీస్ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం జారీ చేయబడినది.

వినియోగదారు పేరు (రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) రుణ ఖాతా నెం.లతో	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయి మొత్తం	తనఖాపెట్టిన ఆస్తి వివరణ
Loan Account No. **0553TL0100000032, 748230110 & 0553TL0100000031** **CRN No. 707949524** **1. M/s. వాయిస్ గేట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**, ప్రాతినిధ్యం వహించు దాని మేనేజింగ్ డైరెక్టర్: **శ్రీ సయ్యద్ మహమ్మద్**, # 10-3-299/2/బి, నవ్ బహార్, హుమాయున్ నగర్, హైదరాబాద్-500028 ....(రుణగ్రహీత) **2. శ్రీ సయ్యద్ మహమ్మద్ తండ్రి శ్రీ సయ్యద్ బషీరుద్దీన్**, # 10-3-299/2, నవ్ బహార్, హుమాయున్ నగర్, హైదరాబాద్-500028 ...(మేనేజింగ్ డైరెక్టర్/తనఖాదారు) **3. శ్రీ సయ్యద్ అహ్మద్ తండ్రి శ్రీ సయ్యద్ బషీరుద్దీన్**, # 10-3-290/బి/ఎఫ్-102, బ్లాక్-బి, స్కిల్ అపార్ట్‌మెంట్స్, హుమాయున్‌నగర్, హైదరాబాద్-500028 ....(హామీదారు/సహ రుణగ్రహీత) **4. శ్రీ సయ్యద్ రేహమ్ సైఫ్ తండ్రి శ్రీ సయ్యద్ మహమ్మద్**, # 10-3-299/2, నవ్ బహార్, హుమాయున్ నగర్, హైదరాబాద్-500028 ....(హామీదారు/సహ రుణగ్రహీత)	**డిమాండ్ నోటీసు తేది: 16-జూలై-2024** **NPA తేది: 13-జూలై-2024** టర్మ్‌లోన్ అగ్రిమెంట్ నెం.**0553TL0100000032** లోన్ 1 **నిమిత్తం రూ. 3,13,93,042.47/-** (మూడు కోట్ల పదమూడు లక్షల తొంబై మూడు వేల నలబై రెండు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అగ్రిమెంట్ నెం.**748230110 నిమిత్తం రూ. 2,01,56,461.74/-** (రెండు కోట్ల ఒక లక్ష యాభై ఆరు వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) మరియు టర్మ్‌లోన్ అగ్రిమెంట్ నెం.**0553TL0100000031 నిమిత్తం రూ. 40,57,705.83/-** (నలబై లక్షల యాభై ఏడు వేల ఏడు వందల ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే), **15-07-2024** నాటికి **మొత్తం రూ. 5,56,07,210.04/-** (ఐదు కోట్ల యాభై ఆరు లక్షల ఏడు వేల రెండు వందల పది రూపాయల నాలుగు పైసలు మాత్రమే)	**తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు:** హుమాయున్‌నగర్, హైదరాబాద్ వద్ద గల, 557 చ.గజాలు విస్తీర్ణం భూమితో 6160 చ.అ. మొత్తం బిల్టప్ ఏరియాతో సెల్లార్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన, పిటిఐఎన్: 1071000497తో, మున్సిపల్ నెం.10-3-299/2 కలిగిన ఇల్లు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: 30'వెడల్పు రోడ్, తూర్పు: శ్రీమతి బుటోల్ Z A ఖాన్ మరియు ఫాతిమా కుబ్రా మేధికి చెందిన ఇల్లు, పడమర: ప్రహరీ గోడ మరియు పొరుగువారి ఆస్తి. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటిలో భూమికి లేదా భూమికి జతచేసిన దేనికైనా శాశ్వతంగా జతచేసిన అన్ని ఫిక్చర్లు మరియు ఫర్నిచర్, ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానికి అన్ని అడిషన్స్ మరియు సంబంధిత తనఖా తేదీ తర్వాత/నుండి ఏ సమయంలోనైనా దానిపై స్థాపించే/నిర్మించే భవనాలు మరియు కట్టడాలు మరియు దానిపై ప్రస్తుతంగల అన్ని భవనాలు మరియు కట్టడాలతో కలిపి,

ప్రదేశం: హైదరాబాద్, తేది: 20-07-2024 సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున.

సుందరం హోమ్
నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600014.
శాఖ కార్యాలయం: ఫ్లాట్ నెం.101/1, మొదటి అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్-500003, టెలిఫోన్. 040-27806002.

స్వాధీనతా ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ శ్రీనివాసుల రెడ్డి సుంకర, సహ-రుణగ్రహీత: కుమారి శిరీష** ఎలకు సెక్షన్ 13(2) క్రింద **30-03-2024** తేదీగల **డిమాండ్ నోటీసును** జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా 30-03-2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: HYD20240049** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.62,55,076/- (అరవై రెండు లక్షల యాభై ఐదు వేల డెబ్బయి ఆరు రూపాయలు మాత్రమే)** + అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ + వ్యయాలు + ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత(లు) పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **18-07-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **18-07-2024** నాటికి **రూ. 64,63,606/- (అరవై నాలుగు లక్షల అరవై మూడు వేల ఆరు వందల ఆరు రూపాయలు మాత్రమే)** మరియు అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి గ్రామం వద్ద గల, సర్వే నెం.లు 165, 166, 167, 178 మరియు 179లో బ్లాక్ నెం.88ఎలో ప్లాట్ నెం.1385 పార్ట్ మరియు ప్లాట్ నెం.1385/ఎపై నిర్మించబడిన ''హ్యాపి హోమ్స్ బ్లాక్-బి'' గా పేరొందిన బిల్డింగ్‌లో (433.34చ.గజాల విస్తీర్ణపు మొత్తం భూమిలో) 32 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో సహా, కార్‌పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) 1570 చ.అ. బిల్టప్ ఏరియాతో, (పిటిఐఎన్ నెం.1266317040), ఇం.నెం.6-1/ఎ/1385/ఎ/బి/102/ఎ/1, మొదటి అంతస్తులో నెం.102 కలిగిన ఫ్లాట్ యావత్తు, **సరిహద్దులు: మొత్తం బిల్డింగ్/కాంప్లెక్స్ సరిహద్దులు:** ఉత్తరం: 30'0 వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.1385 దక్షిణ భాగం, తూర్పు: 30'0 వెడల్పు రోడ్, పడమర: ఖాళీ భూమి మరియు ప్లాట్‌నెం.1418, **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఎస్ఆర్ఓ కుత్బుల్లాపూర్ టైటిల్ డీడ్ నెం. 20948/2023లో పూర్తిగా మరియు మరింత విపులముగా తెలియజేయబడినది.

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,
తేది: 18-07-2024 **అధీకృత అధికారి**

SOUTH INDIAN Bank | **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009**

Ref: RO-HYD/REC/GEN/0184/2024-25 **తేది: 19.07.2024**

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1.	**రుణగ్రహీత: 1. M/s. సబూ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఇం.నెం3-6-476, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్‌కోడ్- 500029, మరియు ఇం.నెం.7-1-638 మరియు 643/1, భాను ఎన్‌క్లేవ్, ఇఎస్ఐ హాస్పిటల్ ప్రక్కన, ఎర్రగడ్డ, హైదరాబాద్, పిన్‌కోడ్- 500038
2.	**హామీదారు: 1. శ్రీ ప్రశాంత్ సబూ, ఇం.నెం.3-5-141/2, రామ్‌కోటి, ఈడెన్ బాగ్, నాంపల్లి, హైదరాబాద్-500001**
3.	**గ్యారంటార్: 2. శ్రీ కె.వీరేందర్ రెడ్డి, ప్లాట్ నెం.19 మరియు 20, వాహెబ్ నగర్ ఎక్స్‌టెన్షన్, సిఖ్ విలేజ్, సికింద్రాబాద్, తిరుమలగిరి, మనోవికాస్‌నగర్, పిన్‌కోడ్-500009**

పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు బకాయి దానిపై భవిష్యత్ వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు మొదలగు వాటితో 18-07-2024 నాటికి M/s. సబూ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాలోని రుణ సదుపాయాలకు సంబంధించి **రూ. 8,95,31,986.67 (ఎనిమిది కోట్ల తొంబై ఐదు లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని రాబట్టుకొనుట కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టిన, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది వుంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **13-08-2024**న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారుకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్తి నెం.1
ఆస్తి యజమాని పేరు: **శ్రీ ప్రశాంత్ సబూ**
ఆస్తి వివరణ:
ఎస్ఆర్ఓ, హైదరాబాద్ యొక్క 16.08.2013 తేదీనాటి సేల్ డీడ్ నం. 2664/2013 లో మరింత పూర్తిగా వివరించబడిన శ్రీ ప్రశాంత్ సబూకి చెందిన, హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ సబ్‌రిజిస్ట్రార్, హైదరాబాద్ మండలం, హిమాయత్‌నగర్ గ్రామం వద్ద గల, ''సాయి తిరుమల రెసిడెన్సీ''లో పార్కింగ్ స్థలంతో సహ మరియు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలిపి), 2902 చ.గజాలలో యుడిఎస్ 50 చ.గజాలతో సహ, నెం.3-6-428/ఎ కలిగిన బిల్డింగ్ మొదటి అంతస్తులో 1575 చ.అ. విస్తీర్ణపు నివాస ఆస్తి, సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: సెట్‌బ్యాక్‌తో ఖాళీ ప్రదేశం, దక్షిణం: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, తూర్పు: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, పడమర: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, భూమి సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ నెం.3-6-427/2 కలిగిన ఆస్తి మరియు కామన్ ఏరియా ఎంట్రన్స్ / మెట్లు, దక్షిణం: మున్సిపల్ నెం.3-6-432 కలిగిన ఆస్తి, తూర్పు: మున్సిపల్ నెం.3-6-427/3 కలిగిన ఆస్తి, పడమర: మున్సిపల్ నెం.3-6-429/1 మరియు 2 కలిగిన ఆస్తి.

స్వాధీనత స్వభావం	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	రూ. 65,90,000/- (అరవై ఐదు లక్షల తొంబై వేల రూపాయలు మాత్రమే)
బయానా (EMD):	రూ. 6,59,000/- (ఆరు లక్షల యభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే). బయానాను 08-08-2024న సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయాలి

ఆస్తి నెం.2
ఆస్తి యజమాని పేరు: **శ్రీ ప్రశాంత్ సబూ**
ఆస్తి వివరణ:
ఎస్ఆర్ఓ, హైదరాబాద్ యొక్క 08.11.2017 తేదీనాటి సేల్ డీడ్ నం. 3713/2017 లో మరింత పూర్తిగా వివరించబడిన శ్రీ ప్రశాంత్ సబూకి చెందిన, హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ సబ్‌రిజిస్ట్రార్, హైదరాబాద్ మండలం, హిమాయత్‌నగర్ గ్రామం వద్ద గల, ''సాయి తిరుమల రెసిడెన్సీ''లో పార్కింగ్ స్థలంతో సహ మరియు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలిపి), 2902 చ.గజాలలో యుడిఎస్ 50 చ.గజాలతో సహ, నెం.3-6-428/ఎ కలిగిన బిల్డింగ్ మూడవ అంతస్తులో 1575 చ.అ. విస్తీర్ణపు నివాస ఆస్తి, సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: సెట్‌బ్యాక్‌తో ఖాళీ ప్రదేశం, దక్షిణం: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, తూర్పు: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, పడమర: సెట్‌బ్యాక్‌గా వదిలివేసిన ఖాళీ ప్రదేశం, భూమి సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ నెం.3-6-427/2 కలిగిన ఆస్తి మరియు కామన్ ఏరియా మెట్లు, దక్షిణం: మున్సిపల్ నెం.3-6-432 కలిగిన ఆస్తి, తూర్పు: మున్సిపల్ నెం.3-6-427/3 కలిగిన ఆస్తి, పడమర: మున్సిపల్ నెం.3-6-429/1 మరియు 2 కలిగిన ఆస్తి.

స్వాధీనత స్వభావం	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	**రూ. 65,90,000/- (అరవై ఐదు లక్షల తొంబై వేల రూపాయలు మాత్రమే)**
బయానా (EMD):	**రూ. 6,59,000/- (ఆరు లక్షల యభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే). బయానాను 08-08-2024న సా.5.00గం. లోగా డిపాజిట్ చేయాలి**
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 50,000/-
వేలం తేది మరియు సమయం	**09-08-2024న ఉ.11.00 గం.ల నుండి మ. 12.00గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)**
బ్యాంక్‌కు తెలిసి తాకట్టు రుణభారాలు	లేవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్ పోర్టల్ వెబ్‌సైట్ అనగా **www.southindianbank.com**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు. వివరాలు **https://bankauctions.in**లో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదైనా తదుపరి స్పష్టీకరణ, ఇ-వేలం నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలు కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌ను 09778495589/09000297130 పై సంప్రదించగలరు.

తేది: 19-07-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ **(చీఫ్ మేనేజర్)**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం



★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325766-All

PLOT FOR SALE



★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

PLOT FOR SALE

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాంసైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహాగని. ఫ్రీ మెయింటెనెన్స్, 10 సం||లలో లక్షల ఆదాయం. Cont: 8500664291. NT-325889

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

LAND FOR SALE

★మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

★3BHK Deluxe Flat for Sale: Ready to move, 1694 Sft., Each Floor one Flat only, 95.0L including all Amenities & Parking, 1.0 Km. from Chaitanyapuri Metro. Ph: 9885549493 / 9618838838. NT-326179

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd. New 2 & 3BHK, 1000-1550 Sft. @ 5500 per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-Raju

WANTED

కౌసల్య మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌లో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ హెచ్.ఆర్. కావలెను. వయస్సు 30సం|| లోపు సంప్ర: నెంబరు.
8096699211
7729985009

WANTED

jobs Apply Now!

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

★RTC 'X' రోడ్స్ అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్‌కి వంటమనుషులు & హౌస్‌కీపింగ్ స్త్రీ/పురుషులు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-326271

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

★Junior College Required for Acquisition / Purchase in Ameerpet Mandal / Hyderabad City. Ph: 9059121035, 040-23702827. NT-Raju

TO-LET

★Large 2BHK Furnished Flat for Rent with Hot Water & AC in Santhosh Nagar Colony, Saidabad, Hyd. Contact: 7286081430. NT-326036

TO-LET COMMERCIAL

★Commercial 2000 Sft., Fully Furnished Plug & Play, New, 30 Seater Office, Pragathi Plaza, 1st Floor, Ayyappa Society, Madhapur. 9063284312. NT-333840

LEASE

★East Facing 2 Side Road G+1 Property for Commercial Lease for 5 yrs. at Swaraj Nagar, Borabanda, Suitable for Hotel, Hostels or any Office purpose. 9247941767. NT-326115

BUILDING & CONSTRUCTION

★కేవలం 1,650/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును... 9398162671. NT-326035

CHANGE OF NAME

★I, SUDHARSAN HERALD NUKABATNI, S/o. Sudhershan Nukabatni, R/o. 2-1-PC/87, P.No. 33, Panchami Colony, Yellammabanda, Kukatpally, Medchal-Malkajgiri, TS-72. I have Changed My Name as "SUDERSHAN HERALD NUKABATNI" as per AAdhar Card & for all purposes. NT-Raju

★I, CHETAN KUMAR alias CHETAN KUMAR HIRALAL KAPADIA, S/o. Hiralal Shamji Kapadia, R/o. H.No. 4-4-926, B1/5, Kandaswamy Lane, Sultan Bazar, Nampally, Putlibowli, Hyd-95, have Changed My Name as CHETAN KUMAR HIRALAL KAPADIA. NT-326202



CHANGE OF NAME

★I, ALIYA FATIMA, D/o. Javed Ali, Residing at H.No. 12-2-419/A/13/1, Flat No. 602, G.M.Heights Apartments, Alapathi Nagar Colony, Mehidpatnam, Gudimalkapur, Hyderabad, T.S-500 028. That Now I have Changed My Name as ALIYA FATIMA in place of My previous Name i.e., ALIYA. NT-Par

★I, AMREEN FATIMA, D/o. Saeed Ahmed, Residing at H.No. 12-2-419/A/13/1, Flat No. 602, G.M.Heights Apartments, Alapathi Nagar Colony, Mehidpatnam, Gudimalkapur, Hyderabad, T.S-500 028. That Now I have Changed My Name as AMREEN FATIMA in place of My previous Name i.e., AMREEN. NT-Par

★I, GANGA REDDY ALLALA, Resident of H.No. 11-13-1358, Road No. 4, Margadarshi Colony Saroornagar, Ranga Reddy District, Hyderabad-500 035. Changed My Name from GANGA REDDY SURAKANTI to GANGA REDDY ALLALA. NT-326037

★I, KESIREDDY SRAVANTHI REDDY, W/o. Kesireddy Venkat Reddy, H.No. 4-41-544/1, Papireddy Nagar, Jagadgirigutta, Kukatpally, Balanagar-500 037, Hyd. Hereby inform that My Original Name is KESIREDDY SRAVANTHI REDDY (After Marriage) as per Aadhar & PAN Card, where as in other documents mentioned as SANDUGARI SRAVANTHI (Before Marriage). Both Names belong to me. NT-125

LOST

★I, RAJESH GAIN, S/o. Abbas Gain, R/o. H.No. 23-68, Madhuranagar, Shamshabad (V&M), RR Dist., TD. I Lost My Original Passport bearing No: W7383192, Date of issue: 16-11-2022, Date of Expiry: 15-11-2032, while screning inside Airport premises. If any found, please Contact: 8478073548. NT-Par

★I, AKKI NAGASRI DEEPTI, D/o. A Raghavendra Charyulu, R/o. H.No. 6-3-1246, Flat No. 5-02, Marvel Residency, Rajbhavan Road, Erramanzil, Hyderabad-82, Telangana, has Lost My Passport bearing No. R0610471 and My Son MADDISETTI CHARAN SAI ARIHAN Passport No. U6726528 while travelling from My house to Panjagutta. If found, Ph: 7702228828. NT-97971

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202	అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126	దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125	ఉప్పల్, తార్నాక : 9182777806	B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
	L.B.నగర్, వనస్థలిపురం : 9182777209	కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205